# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 183 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 16- 11 - 2024 పేజీలు : 8


విజేతలుగా తిరిగి రండి






## శ్రీశైలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి సంబరాలు





మహానంది పుణ్యక్షేత్రం కార్తీక కోటి దీపకాంతులతో దేదిద్యమానంగా వెలుగొండింది.కార్తీక పౌర్ణమి కృత్తికా దీపోత్సవం సందర్భంగా కోటి దీపోత్సవం,జ్వాలాతోరణ పూజలు అత్యంత వైభవంగా వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ముందుగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం గర్భాలయంలో వెలిగే అఖండదీపము నుండి అగ్నిని స్వీకరించి, శ్రీ కామేశ్వరి మహానందీశ్వరుల ఉత్సవమూర్తులను ఆలయం ముందు భాగంలో ఆస్థానం గావించి వేలాదిమంది భక్తుల సమక్షంలో జ్వాలాతోరణం పూజలు నిర్వహించారు.ఆలయంలోని పుష్కరిణి వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి జలహారతులు సమర్పించారు.చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా కట్టుకున్నాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్.రామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## సిగ్గులేకుండా ప్యాలెస్ కట్టుకున్నారు

- అసెంబ్లీలో బడ్జెట్ పై సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- స్కాముల కోసమే స్కీములు పెట్టారని వ్యాఖ్యలు
- రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని చెప్పలేమని స్పష్టీకరణ
- రుషికొండ ప్యాలెస్ చూసి కళ్లు తిరిగాయని వెల్లడి



గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, పాపాలు, నేరాలే రాష్ట్రానికి శాపంగా మారాయని, అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజా సంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. బడ్జెట్ పై ప్రసంగంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రజల ఆశలు నెరవేర్చాలంటే మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉందని, రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ ముందుకెళుతున్నామని, వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో వెలికితీశామని చెప్పారు.

-మిగతా 2లో

## ఎన్టీఆర్ స్టేడియంలో కోటి దీపోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాదులో కోటి దీపోత్సవం నిర్వహిస్తున్న ఎన్టీవీ అధినేత
- అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి దంపతులు




ఎన్టీవీ చానల్ అధినేత నరేంద్ర చౌదరి ప్రతి ఏటా కార్తీకమాసంలో హైదరాబాద్ లో కోటి దీపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. నేడు కార్తీక పౌర్ణమి కాగా... కోటి దీపోత్సవానికి తెలంగాణముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు.

## వైసీపీ రాష్ట్ర సమన్వయకర్తగా సజ్జల..

- ఇటీవల ఎన్నికల్లో వైసీపీ ఓటమి
- పార్టీ నిర్మాణంపై దృష్టి సారించిన జగన్
- పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్
- ఒంగోలు ఇన్చార్జిగా చుండూరు రవి నియామకం

ఈ మేరకు జగన్ ఆదేశాలతో వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన

ఇటీవల ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైసీపీ అధినేత జగన్ పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా, వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.




## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్ తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

- అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు
- ఐఐటీ మద్రాస్ తో 8 విభాగాల్లో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యం



అమరావతి పల్లె వెలుగు న్యూస్

అమరావతి ని అంతర్జాతీయ స్థాయి నగరం తీర్చిదిద్దడంతో పాటు వివిధ రంగాల్లో అధునాతన సాంకేతికత, పరిశోధనల ఫలాలను ఏపీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు దేశంలోనే పేరెన్నిగన్న రీసెర్చి ఇనిస్టిట్యూట్ అయిన ఐఐటీ మద్రాస్ తో కూటమి ప్రభుత్వం పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక సంబంధిత కార్యకలాపాల్లో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఐఐటీ మద్రాస్ నిర్ణయించింది.

2లో

## సంక్షేమ రాజ్యం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభవం
- బడుగుల చేయూతకు పాతరేసిన వైసీపీ
- పథకాల పునఃప్రారంభానికి భారీగా నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- వాటి అమలుతో కళకళలాడనున్న అన్ని కార్పొరేషన్ కార్యాలయాలు
- 'జగనన్న' పేరు తొలగింపు.. అంబేడ్కర్ పేరుతో తిరిగి ప్రారంభం
- విదేశీ విద్య, బెస్టు అవైలబుల్ స్కూల్స్‌తో సహా పథకాల అమలు



సంక్షేమ రాజ్యం మళ్లీ మొదలైంది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలకులు మూలన పడేసిన పథకాలకు తిరిగి జీవం రానుంది. ఐదు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడు రోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు పెద్దపీట వేసింది. గత ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి ఆయా వర్గాలకు అందించే దిశగా నిధులు కేటాయింపులు చేసింది. వీటిని తక్షణమే అ మల్లోకి తెచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. దీంతో ఆయా వర్గాలకు ఊరట లభించినట్లైంది. కొత్త పథకాలతో పాటు కార్పొరేషన్ రుణాలతో ఎక్కువ మంది లబ్ధి పొందే అవకాశం ఉంది.

ఒంగోలు నగరం, నవంబరు పల్లె వెలుగు న్యూస్

వైసీపీ పాలనలో అటకెక్కిన సంక్షేమ పథకాలు మళ్లీ పట్టాలెక్కనున్నాయి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళకళలాడిన కార్పొరేషన్లు 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక నిధులు లేక నీరసించిపోయాయి. రూపాయి అంటే రూపాయి కూడా జగన్.. బడుగుల కార్పొరేషన్లకు కేటాయించలేదు. దీంతోపాటు గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ పక్కన పడేసింది. స్వయంఉపాధి, భూమి కొనుగోలు పథకాలు, విలువైన వాహన యూనిట్లు, బీసీ కార్పొరేషన్ ద్వారా చేతివృత్తుల వారికి ఆదరణ పథకం కింద అందించే పనిముట్లు, పడవలు, వలలు, ఎస్సీలకు భూమి కొనుగోలు చేసి ఇచ్చి వాటిని సాగు చేసుకునేందుకు బోర్లు, కరెంటు మోటార్లు అందించే పథకాలన్నీ వైసీపీ అధికారంలోకి రావటంతోనే నిలిపివేశారు. వీటితోపాటు సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతులు సంక్షేమశాఖల ద్వారా అమలు జరిగే అంబేడ్కర్ విదేశీ విద్య, బెస్టు అవైలబుల్ స్కూళ్లు, ఎస్సీ, ఎస్టీలు, బీసీలకు ఇంటర్‌లో కార్పొరేట్ విద్యను అందించడం వంటి అనేక పథకాలను గత ప్రభుత్వం పూర్తిగా ఎత్తేసింది.

-మిగతా 2లో


## వైసీపీ రాష్ట్ర సమన్వయకర్తగా సజ్జల..

ఇటీవల ఎన్నికల్లో వైసీపీ ఓటమి
పార్టీ నిర్మాణంపై దృష్టి సారించిన జగన్
పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్
ఒంగోలు ఇన్చార్జిగా చుండూరు రవి నియామకం





ఈ మేరకు జగన్ ఆదేశాలతో వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన

ఇటీవల ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైసీపీ అధినేత జగన్ పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా, వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.

# సంక్షేమ రాజ్యం

**బీసీ సంక్షేమానికి పెద్దపీట**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. మొత్తం రూ.39,007 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో కొద్దిరోజుల్లోనే అనేక పథకాలు అమలు కానున్నాయి. స్వయం ఉపాధి పథకాలతోపాటు కార్పొరేషన్ల ద్వారా నేరుగా అందించే పలు రుణాలు వారికి అందనున్నాయి.

**కేటాయించిన నిధులు**

బీసీ కార్పొరేషన్‌కు రూ.896.79 కోట్లు

బీసీ ఏ కార్పొరేషన్‌కు రూ.276.24 కోట్లు

బీసీ బీ కార్పొరేషన్‌కు రూ.243.01 కోట్లు

బీసీ డీ కార్పొరేషన్‌కు రూ.284.82 కోట్లు

బీసీ ఈ కార్పొరేషన్‌కు రూ.92.72 కోట్లు

ఎస్సీల సంక్షేమానికి రూ.18,497 కోట్లు

రాష్ట్రంలో ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ.18,497 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో గతంలో నిలిపివేసిన అనేక పథకాలను పునరుద్ధరించనున్నారు. ఉదాహరణకు వైసీపీ ప్రభుత్వం దళిత విద్యార్థుల చదువులను అర్ధంతరంగా ఆపేస్తూ బెస్ట్ అ వైల్‌బుల్ స్కూల్స్ పథకాన్ని అధికారంలోకి రావటంతోనే వైసీపీ నిలిపివేసింది. దీంతో ఈ పథకం కింద ప్రయివేట్ పాఠశాల్లో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. అలాంటి వారికి ఇప్పుడు మంచిరోజులు వచ్చాయి. ఎస్సీ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా కూటమి ప్రభుత్వం భారీగానే ?నిధులను కేటాయించింది. ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ విదేశీ విద్య పథకాలు ఇక అర్హులైన ఎస్సీలందరికీ అందనున్నాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు వేలాది మంది నిరుద్యోగులకు అందనున్నాయి. వైసీపీ ప్రభుత్వం నిలుపుదల చేసిన ఎన్ఎస్‌సీఎఫ్‌డీసీ పథకం తిరిగి అమలు కానుంది.

కేంద్రప్రభుత్వ నిధులతో, బ్యాంకులతో సంబం?ధం లేకుండా యూనిట్లను అందజేసే ఈ పథకం కింద యూనిట్లను ఈ ఏడాదిలోనే లబ్ధిదారులకు అందజేయనున్నారు. వీటితో పాటు గిరిజన సంక్షేమానికి రూ.7,557 కోట్లు, మైనార్టీల సంక్షేమానికి రూ.4,376కోట్లు కేటాయించారు. దీంతో ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా కూడా స్వయం ఉపాధి యూనిట్లకు వందలాది మంది నిరుద్యోగులకు జిల్లాలో రుణాలు అందనున్నాయి. మొత్తంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని కార్పొరేషన్లకు పూర్వవైభవం తేనుంది.

# సిగ్గులేకుండా ప్యాలెస్ కట్టుకున్నారు..

కోట్లు కుమ్మరించి ప్యాలెస్ కట్టుకున్నా దాంట్లోకి వెళ్లలేకపోయారు! రూ.430 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ నిర్మించుకున్నారు. ఆ బిల్డింగులు చూసి నాకే కళ్లు తిరిగాయి. ప్రభుత్వ ధనంతో ప్యాలెస్ లు కడతారా? సిగ్గూ ఎగ్గూ లేకుండా కుటుంబ సభ్యులకు కూడా ప్యాలెస్ లు కట్టుకున్నారు. రుషికొండపై 7 బ్లాకులు కట్టారు.

పర్యావరణాన్ని విధ్వంసం చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టులను మభ్యపెట్టారు. కోట్లు కుమ్మరించి ప్యాలెస్ కట్టుకున్నారు కానీ దానిలోకి వెళ్లలేకపోయారు.

రూ.400 కోట్లు సొంత పత్రిక సాక్షికి ప్రకటనల రూపంలో ఇచ్చుకున్నారు. ప్రజాధనంతో వాలంటీర్ల ద్వారా సాక్షి పత్రికను కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చుకున్నారు.

**కన్నతల్లిపై అసభ్యకర పోస్టింగులు పెట్టించే వాళ్లు మనుషులా... పశువులా..?**

సోషల్ మీడియాలో సైకోలను తయారు చేశారు. కన్నతల్లిపైనా అసభ్యకర పోస్టింగులు పెట్టించే పరిస్థితికి వచ్చారంటే ఏమనుకోవాలి? కన్నతల్లి శీలాన్ని శంకించే పరిస్థితి ఉందంటే వాళ్లు మనుషులా... పశువులా...? తల్లి వ్యక్తిత్వాన్నే హననం చేసేవారికి మనం ఒక లెక్కా?

ఎన్డీయే కూటమిలోని నేతలు, కార్యకర్తలు ఎవరూ అసభ్య పోస్టులు పెట్టరు... ఒకవేళ పెడితే కఠినంగా శిక్షిస్తాం. ఆడబిడ్డలు గౌరవంగా బతికేలా చేస్తాం. రాబోయే రోజుల్లో ఏ ఆడబిడ్డా అవమాన పడటానికి వీల్లేదు. చట్టానికి పదును పెట్టి కఠినంగా వ్యవహరిస్తాం.

ఆస్తుల సృష్టి జరగలేదు... బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు అమరావతి, పోలవరం, విద్యుత్ రంగం విధ్వంసం చేశారు. ఐదేళ్లు పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఏమీ కల్పించలేదు. ఐదేళ్ల పాటు ఆస్తుల సృష్టి లేదు... ఆదాయం పెరగలేదు. ఆదాయం తగ్గింపుతో పాటు పన్నులు పెంచారు. బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు... ఆస్తులు తాకట్టు పెట్టారు.

మేము అధికారంలోకి రాగానే 7 శ్వేత పత్రాలు విడుదల చేశాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపకల్పన చేశాం. ప్రజలు 21 మంది ఎంపీలను గెలిపించడంతో ఢిల్లీలో పలుకుబడి పెరిగింది. కేంద్ర సహకారం లేకుంటే రాష్ట్రం ఏమయ్యేదో తెలిసేది కాదు.

**నేరస్తుల రాజకీయ ముసుగు తొలగిస్తాం**

**జీరో టాలరెన్స్ విధానంతో వెళతాం.** రాజకీయ ముసుగులో నేరాలు చేయాలనుకునే వారికి ముసుగు తొలగిస్తాం. సభకు వైసీపీ ఎమ్మెల్యేలు రాకపోవచ్చు... కానీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. త్వరలో టూరిజం పాలసీ కూడా తీసుకొస్తాం. అమరావతి, పోలవరాన్ని పట్టాలెక్కించాం. గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు.

సూపర్-6 లో ఇచ్చిన దీపం-2 పథకం అమలు చేశాం. 48 గంటల్లోనే సిలిండర్ కు డబ్బులు అందిస్తున్నాం. లబ్ధిదారులకు నేరుగా అందించే విధానాన్ని త్వరలో తీసుకొస్తాం. డిసెంబరులో లక్ష ఇళ్లు గృహ ప్రవేశాలు నిర్వహిస్తాం. గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి జాగా ఇస్తాం.

**ప్రజల నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిలబెడదాం**

ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్ తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్ తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక సంబంధిత కార్యకలాపాల్లో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఐఐటీ మద్రాస్ నిర్ణయించింది.

ఐఐటీ-ఎం ప్రతినిధులతో ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. సాయంత్రం ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్, ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల నడుమ కీలక ఒప్పందాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాదర్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికా శుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటీ మద్రాస్ డైరక్టర్ ప్రొఫెసర్ విజినాథన్ కామకోటి, డీన్ ఆఫ్ ప్లానింగ్ రామానుజం సారథి, ఎంజే శంకర్ రామన్ (సీఈవో, ఐఐటీ-ఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్), ప్రొఫెసర్ మహేష్ పంచాగ్నుల (మాజీ డీన్, ఐఐటీ-ఎం కార్పొరేట్ రిలేషన్స్), ప్రొఫెసర్ రవీంద్రన్ (హెడ్, సెంటర్ ఫర్ రెస్పాన్సిబిల్ ఎఐ), రాజేష్ (ఐఐటీ-ఎం అల్యూమినస్), చెన్నై సీఎంవో అధికారి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

**1. ఐఐటీఎంఏపీ సీఆర్డీయే ఒప్పందం**

అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహాల కోసం ఈ ఒప్పందం కుదిరింది. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఫిజికల్, వర్చువల్ పద్ధతుల్లో ఐఐటీఎం సంస్థ ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేస్తుంది.

**2. ఐఐటీఎం ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం**

సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీఎం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఒప్పందం కుదిరింది. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పరిశోధనతో పాటు కన్సల్టెన్సీ, విద్య, శిక్షణ ప్రయోజనాలను సాధించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

**3. ఐఐటీఎంఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ఒప్పందం**

స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫాంల ద్వారా స్కేల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

**4). ఐఐటీఎం ఏపీ విద్యాశాఖ ఒప్పందం**

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరుపార్టీల నడుమ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఐఐటీఎం ప్రవర్తక్ విద్యాశక్తి ద్వారా ఏపీలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐఐటీఎం సాంకేతిక శిక్షణ ఇస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.

**5). ఐఐటీఎం ఇన్వెస్టిమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం**

విమానాశ్రయాలను లాజిస్టిక్స్ / మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ముఖ్యంగా కుప్పం, పుట్టపర్తి విమానాశ్రయాలపై దృష్టిసారించడం, ఆయా ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను గుర్తించి అభివృద్ధి చేయడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

**6. ఐఐటీఎం ఐటీ శాఖ ఒప్పందం**

అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం... తద్వారా రాష్ట్రంలో అంతర్జాతీయ డేటా కనెక్టివిటీని మెరుగుపరచడం ఈ ఒప్పందం ఉద్దేశం.

**7. ఐఐటీఎం ఆర్టీజీఎస్ శాఖ ఒప్పందం**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్ వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం ఐఐటీఎం ప్రవర్తక్ తో ఏపీ ఆర్టీజీఎస్ కలిసి పనిచేస్తుంది.

**8. ఐఐటీఎం క్రీడల శాఖ ఒప్పందం**

అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ఈ ఒప్పందం ఉపకరిస్తుంది.

# వైసీపీ రాష్ట్ర సమన్వయకర్తగా సజ్జల..

సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించడం తెలిసిందే. దాదాపు జగన్ తర్వాత పవర్ హౌస్ సజ్జల అనేంతగా ఆయన హవా నడిచింది. ఇక, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత కాగా, బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో... ఒంగోలు నియోజకవర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

# సభకు వెళ్లని వారికి పదవులెందుకు ?







ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ నాయకుడు. ఇప్పుడు ఆయన ఆరవ పర్యాయం అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1996లో ఓ దఫా లోక్‌సభకు కూడా ఎన్నికయ్యారు. రాజకీయంగా విశేష అనుభవం గడించిన చింతకాయల అయ్యన్న పాత్రుడికి అసెంబ్లీ వ్యవహారాలను ఎలా నిర్వహించాలో బాగా తెలుసు. సభా సంప్రదాయాలను, అసెంబ్లీ ఔన్నత్యాన్ని తిరిగి ఇనుమడింప జేయాలన్న దృఢ సంకల్పం స్పీకర్ అయ్యన్న పాత్రుడి మాటల్లో వ్యక్తమవుతోంది. అందుకు తగిన అవకాశం ఆయనకు ఇదే. సభా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది కనుక స్పీకర్ అయ్యన్న పాత్రుడికి సభానాయకుడైన ముఖ్యమంత్రి నుంచి తగిన సహకారం లభిస్తుంది. ఈ క్రమం లోనే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజు సభకు సెలవు ప్రకటించి, ఆ రోజున కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులకు, ఆసక్తి ఉన్న మిగతా సభ్యులకు బడ్జెట్ అంశాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. కోట్లాదిమంది ప్రజలు నేరుగా చట్టసభలకు వెళ్లలేరు కనుక వారు తమ ప్రతినిధులను ఎన్నుకొని చట్టసభలకు పంపిస్తారు. చట్టసభలలో జరిగే చర్చలలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు మేలు చేసేవిగా ప్రభావితం చేయడం ఎన్నికైన ప్రజాప్రతినిధుల రాజ్యాంగ బాధ్యత. ఫలితంగానే ప్రజాస్వామ్య దేశాలలో చట్టసభలకు, అక్కడ జరిగే చర్చలకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. ప్రజాస్వామ్య సౌధాలుగా చట్టసభలను పేర్కొనడానికి గల కారణం కూడా అదే. చట్టసభల అస్తిత్వాన్ని, ఔన్నత్యాన్ని వాటికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, సభా నాయకుడు, ప్రతిపక్షనేత, స్పీకర్... ఇలా అందరూ ఉమ్మడిగా పెంపొందించడానికి కృషి చేయాలి. "చర్చల ద్వారా ప్రభుత్వ పాలన సాగించడమే ప్రజాస్వామ్యం" అని అన్నారు ప్రఖ్యాత రాజనీతి శాస్త్రజ్ఞుడు స్టూవర్ట్ మిల్. వాడిగా వేడిగా చర్చలు జరిగినపుడు సభలో వాయిదాలు, వాకౌట్లు వంటివి జరగడం సహజమే. ప్రతిపక్ష సభ్యులు కొన్ని సందర్భాలలో నిరసన తెలపడం కూడా ప్రజాస్వామ్యంలో ఓ భాగమే. నిరసనను అధికారికంగా తెలియజేయడం కూడా శాసనసభ కార్యకలాపాల ప్రక్రియలో ఓ భాగం. కానీ, ఆ నిరసన హుందాగా ఉండాలి, తగిన కారణాల వల్ల నిరసన తెలియజేశారనే వాస్తవం ప్రజలు గ్రహించాలి. అది ప్రజలలో ఆలోచన రేకెత్తించేదిగా ఉండాలి.

దురదృష్టవశాత్తూ, దేశంలో కొన్ని రాజకీయ పార్టీల 'ఎకో సిస్టమ్' పూర్తిగా మారిపోయింది. కొన్ని రాజకీయ పార్టీలకు వార్ రూమ్‌లు, సోషల్ మీడియా వింగ్‌లు, రాజకీయ వ్యూహకర్తలు పని చేయడం కీలకంగా మారింది. గతంలో మాదిరిగా సిద్ధాంత భావజాలం, ప్రజాస్వామ్య పంథా, సానుకూల వైఖరి మొదలైన విధానాలు కొన్ని పార్టీలకు కాలం చెల్లినవిగా మారిపోయాయి. కులాలు, మతాలు, ప్రాంతీయ సెంటిమెంట్లను వాడుకోవడం, ప్రత్యర్థి రాజకీయ నాయకుల వ్యక్తిత్వహననానికి సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను దుర్వినియోగం చేయడం ఎక్కువైంది. ఒకవిధంగా చెప్పాలంటే%-% కొన్ని రాజకీయ పార్టీలకు ఇవే పూర్తిస్థాయి రాజకీయ కార్యకలాపాలుగా మారిపోయాయి. ఆ పార్టీలకు ఈ హంగులన్నీ ఎందుకంటే%-% ఏదో ఒక విధంగా అధికారంలోకి రావడానికే. ఒకప్పుడు పాజిటివ్ ఓట్ ద్వారా అధికారంలో ఉన్న వారు తిరిగి అధికారంలోకి రావాలనుకొనేవారు. కానీ, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలను దెబ్బతీసి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. అందుకోసం సోషల్ మీడియాను పూర్తిగా దుర్వినియోగపరుస్తున్నారు.

# మూసీపై మురికి రాజకీయం మానండి





తెలంగాణతో పాటు హైదరాబాద్ నగరం వైపు ప్రపంచం దృష్టి సారించే మహోన్నత ఉద్దేశంతో మూసీ పునరుజ్జీవనానికి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దృష్టిసారించింది. ఇది జీర్ణించుకోలేని విపక్షాలు నీచ రాజకీయాలు ప్రారంభించాయి. ఇందులో భాగంగానే 'నమామి గంగే...'ను చూసి నేర్చుకోవాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాసం రాశారు (09.11.2024).

నిజానికి చిత్తశుద్ధి లేని శివపూజలేలా అన్నట్లు సాగుతున్నది 'నమామి గంగే' కార్యక్రమం. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ కార్యక్రమాన్ని బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. 2005లో (నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు) ప్రారంభమైన సబర్మతీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు విడతలవారీగా కొనసాగుతోంది అని కిషన్ రెడ్డి తన వ్యాసంలో అంగీకరించారు. అంటే ఇరవై ఏళ్లుగా ఆ పనులు పూర్తి కాలేదని ఆయనే స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రధానమంత్రి అయిన పదకొండేళ్లకు కూడా ఒక నది ప్రక్షాళనను పూర్తి చేయలేదు. దాని నుంచి ఏం నేర్చుకోవాలి? సబర్మతీ నదీ ప్రక్షాళనకు వందల కోట్ల రూపాయలు వెచ్చించిన తర్వాత కూడా దేశంలోనే కలుషితమైన నదుల్లో రెండో స్థానంలో సబర్మతి నది ఉన్నదని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) 2022లో నివేదిక ఇచ్చింది. మరి ఆ నిధులన్నీ ఏం చేసినట్లు? అక్కడి నుంచి ఏం నేర్చుకోవాలి?

లోక్‌సభలో ఆగస్టు 8న ఇచ్చిన ఒక రాతపూర్వక సమాధానం ప్రకారం%-% 'నమామి గంగే'లో గత పదేళ్లలో రూ.32,070 కోట్లతో 5,282.39 కిలోమీ టర్ల సీవరేజీ నెట్‌వర్క్‌తో కలుపుకొని రోజుకు 6,217.15 మిలియన్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేందుకు 200 మురుగు శుద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు కేవలం 120 ఎస్‌టిపిలు మాత్రమే పూర్తయ్యాయి. రోజుకు కేవలం 3,241.55 మిలియన్ లీటర్ల మురుగు నీటినే శుద్ధి చేస్తున్నారు. అంటే ఇంకా రోజుకు 3 వేల మిలియన్ లీటర్ల పైచిలుకు మురుగు నీరు గంగలో కలుస్తూనే ఉంది.

గంగా పరివాహకంలోని ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడంబీ బిహార్‌లో బీజేపీ మిత్రపక్షం అధికారంలో ఉండడంతో అక్కడ ఎస్టీపీల నిర్మాణం, ఇతర కార్యక్రమాల్లో భారీ అవినీతి చోటు చేసుకుంటున్నా బయటకు రానివ్వడం లేదనే ఆరోపణలున్నాయి. నమామి గంగేతో గంగా నది ఏమాత్రం శుభ్రం కాలేదనడానికి పశ్చిమ బెంగాల్ కాలుష్య నియంత్రణ మండలి (%ఔదీ ౹జదీ%) నిర్వహించిన అధ్యయనమే మంచి ఉదాహరణ. ఆ అధ్యయనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌లోని బహరంపూర్ నుంచి డైమండ్ హార్బర్ వరకు గంగా నది నీరు తాగడానికి కాదు కదా కనీసం స్నానం చేయడానికి పనికి రాదు. నమామి గంగే ఎగువ రాష్ట్రాల్లో అద్భుతంగా సాగితే, మరి పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటి పరిస్థితి ఎలా ఉందో కేంద్ర మంత్రి జవాబు ఇవ్వాలి.

దేశం లోని ప్రముఖ నగరాల్లో ఒకటైన హైదరాబాద్ మధ్యగా మూసీ ప్రవహిస్తోంది. రాష్ట్రంలోని ప్రతి ముగ్గురిలో ఒకరు మూసీ పరివాహకం లోనే జీవిస్తున్నారు. నగర ప్రజలతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు మూసీ కాలుష్యంతో నరక యాతన అనుభవిస్తున్నారు. ఇటువంటి నది ప్రక్షాళనకు సహకరించాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అక్కసుతో వ్యవహరిస్తున్నారు. ఆయన రివర్ సిటీస్ అలయెన్స్ గురించి గొప్పగా చెప్పారు. పైసా ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయాలో చెప్పే ఉచిత సలహాల మండలి అది. నదుల ఒడ్డున ఉన్న నగరాలు నదీ కేంద్రిత ఆలోచన, కార్యాచరణతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నదుల పునరుజ్జీవన బాధ్యత ఆయా నగరాలదే. నదుల పునరుజ్జీవనం అనే కాకుండా ఓ అభివృద్ధి కార్యక్రమంగా చూడాలని మోదీ చెప్పారని ఓ వైపు చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అదే పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైనా, ముఖ్యమంత్రి పైనా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. మూసీ పునరుజ్జీవనానికి డీపీఆర్ తయారుకాకముందే రూ.1.50 లక్షల కోట్ల వ్యయం, అవినీతి, విలువైన భూములపై కన్ను వంటి బీఆర్ఎస్ సోషల్ మీడియా చెప్పే మాటలన్నింటినీ కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చేయడం తన స్థాయిని తాను తగ్గించుకోవడమే.

ఒక్కసారి కలవని%-% కనీసం గౌరవించని గత ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలుసుకునేందుకు పలుమార్లు లేఖలు రాసిన కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రిని గౌరవించే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి మూసీ పునరుజ్జీవనంపై మాట్లాడేందుకు ఎందుకు ఆసక్తి చూపడం లేదు? గంగా నది పరీవాహకంలో రూ.39,080.70 కోట్లతో వివిధ ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని కేంద్ర మంత్రి వ్యాసంలో స్వయంగా చెప్పారు. మరి మూసీ ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం నుంచి మంత్రి ఎప్పుడైనా ఒక్క పైసా అడిగారా? కనీసం ఇప్పుడైనా ఒక రూ.10వేల కోట్లు ఇప్పించగలరా? పదేళ్లుగా కేంద్ర మంత్రిగా ఉంటున్న కిషన్ రెడ్డి మూసీ పునరుజ్జీవనానికి ఇప్పటి వరకు చేసిన కృషి ఏమిటి? పోనీ ఇక ముందు చేసే సహాయం ఏమిటో స్పష్టం చేయాలి. నదీ గర్భం లోని ఇళ్ల కూల్చివేతలను కేంద్ర మంత్రి తప్పు పడుతున్నారా? ఆక్రమణలకు కేంద్ర మంత్రి అండగా ఉంటారా? తేల్చి చెప్పాలి.

మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు. వారి తరలింపు ఖర్చుల కోసం రూ.25వేల చొప్పున ప్రభుత్వం అందజేస్తోంది. ఇప్పటికే కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి వెళ్లిన నిర్వాసితుల పిల్లల కోసం అక్కడే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. 250 కుటుంబాలు ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి వెళ్లాయి. మూసీ నిర్వాసితులకు ఓఆర్‌ఆర్ సమీపంలో ఒకొక్కరికి 150 నుంచి 200 గజాల స్థలాలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. నిర్వాసితుల్కైన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తోంది. నిర్వాసితులకు ఏ నష్టం కలగనివ్వమని ప్రభుత్వం భరోసా ఇస్తున్నా ప్రతిపక్షాలు విషం చిమ్ముతూనే ఉన్నాయి.

పేదల ఇళ్లు కూలగొడుతున్నారని కిషన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. కానీ, వారికి పునరావాసం కల్పించిన తరువాతే ప్రభుత్వం ఇళ్లు కూలుస్తోంది. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఏం జరుగుతున్నదో కేంద్ర మంత్రి కళ్లకు కనబడటం లేదు. నేరస్థులను శిక్షిస్తున్నామనే పేరుతో ఒక వర్గం వారిపై కక్షగట్టి ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారు. అది రాజ్యాంగ విరుద్ధమని బుల్డోజర్ రాజ్యం పనికిరాదని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. హైదరాబాద్ నగరంలో మెట్రోకు రూ.25 వేల కోట్లు, ట్రిపుల్ ఆర్‌కు రూ.30వేల కోట్లు, ఓఆర్‌ఆర్ టు ట్రిపుల్ ఆర్ రేడియల్ రోడ్లకు రూ.10 వేల కోట్లు, ఎస్టీపీల నిర్మాణం, నష్టపరిహారం చెల్లింపులకు రూ.10 నుంచి రూ.15 వేల కోట్లు, మల్లన్నసాగర్ నుంచి గండిపేటకు ట్రంక్‌ల్కైన్ ఏర్పాటుకు రూ. ఆరు నుంచి రూ.ఏడు వేల కోట్లు, ఎలివేటర్లు, ఇతరత్రాలకు రూ.30వేల కోట్లు... ఇలా మొత్తంగా రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే మూసీ ఒక్కదానికే ఆ నిధులంటూ కేంద్ర మంత్రి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పద్ధతిలో మూసీ రివర్ ఫ్రంట్ పనులు చేపడతామని ముఖ్యమంత్రి వివరంగా చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంతవరకు టెండర్లు పిలవలేదు, ఎవరికీ కాంట్రాక్టు ఇవ్వలేదు. ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. అయినా అవినీతి, భారీ ఖర్చు అంటూ ప్రచారం చేయడం తప్పు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఏనాడూ మాట్లాడని కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు అడుగడుగునా అడ్డు తగులుతున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి చేతనైతే హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తేవాలి, లేదా మౌనంగా ఉండాలి.

# గిరిజనులతో మాట్లాడిన ప్రధాని మోడీ



దర్తీ ఆది భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా పథకాల ప్రారంభం, చెంచులకు లబ్ధి చేకూర్చేలా రూ, 6900 కోట్లు పథకాలకు శ్రీకారం,

**రెవిన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి,**

**ఆత్మకూరు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** దర్తీ అబ్ భగవాన్ బిర్సా ముండా 150.జయంతి జన్ జాతీయ గౌరవ దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెంచు గిరిజనులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడి చెంచులకు అభివృద్ధి కోసం శ్రీకారం చుట్టిన సరికొత్త పథకాలపై వివరించడం జరిగిందని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి అన్నారు, శుక్రవారం దర్తీ ఆది భగవాన్

బిర్సా ముండా జయంతి జెన్ జాతీయ గౌరవ దినోత్సవం మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బిర్సా భగవాన్

అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు జానపద నాయకుడని అన్నారు, బీహార్ ఝూర?ండ్, అటవీ ప్రాంతంలో జరిగిన మిలి నేరీయన్ ఉద్యమానికి సారథ్యం వహించి 22, ఏళ్లు వయసులోనే బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించి స్వాతంత్రోద్యమ చరిత్రలో ఓ ప్రముఖ వ్యక్తిగా బిర్సా ముండా నిలిచారని అన్నారు, పాతికేళ్లు నిండక ముందే

మహా వ్యక్తిగా సత్కరించబడ్డ ఏకైక అటవీ జాతి నాయకుడు బిర్సా ముండా అని అన్నారు, మహా వ్యక్తి జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా చెంచులకు రూ, 6900, కోట్లు విలువైన సరికొత్త పథకాలను శ్రీకారం చుట్టి దేశంలోనే చెంచు గిరిజనులు జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్యేయమని అన్నారు, ప్రతి గిరిజనుడిని విజన్ నుంచి మిషన్ కు వైపు నడిపించేందుకు ప్రభుత్వాలు

పూనుకున్నాయన్నారు, దేశంలో5, కోట్లకు పైగా ఉన్న గిరిజన జాతులకు ప్రతి గూడెంలో 25 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వారిని ప్రగతి పథంలో నడిపించేందుకు బిర్సా ముండా జయంతిని వేదిక చేసుకోవడం జరిగిందన్నారు, అనంతరం అధికారులు మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు ఎంపీడీవో తహశీ ల్దార్ ఇతర శాఖల అధికారులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు,

## ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు ఘనంగా సన్మానం చేసిన టిడిపి మైనార్టీ నాయకులు.



**పాములపాడు నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** పాములపాడు మండలంలోని, టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి.బషీర్ అహ్మద్, తెలుగు యువత పాములపాడు మండల ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫిజ్ లు నూతనంగా ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన మౌలానా ముస్తాక్ అహమ్మద్ కు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి.బషీర్ అహ్మద్, పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫీస్ మాట్లాడుతూ మౌలానా ముస్తాక్ అహ్మద్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం చాలా కష్టపడడం జరిగిందన్నారు. ఆయన పోయిన వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ఉద్యమాలు చేసి, చాలాసార్లు అరెస్టు కావడం జరిగిందన్నారు. ఆయన ఉద్యమాలను పోలీసులు, ఇతర పార్టీ నాయకులు అడ్డుకున్న ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా ముందడుగు వేసి, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన మైనార్టీ నాయకుడు అన్నారు. ఆయన సేవలను గుర్తించి నామినేటెడ్ పదవి రావడం గొప్ప విషయం అన్నారు. అనంతరం ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కు పాములపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్.అబ్దుల్ హాఫిజ్, టిడిపి మైనార్టీ సెల్ నంద్యాల పార్లమెంట్ కార్యదర్శి ఎస్ఎండి.బషీర్ అహ్మద్



(హాఫీసాబ్), ఇతర నాయకులు సుభాన్ మౌలానా, ముర్తుజావలి, ఆర్.ఎం.పి డాక్టర్ మొహమ్మద్ ఖాసిం, శివరామిరెడ్డి, ఇతర నాయకులు కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## నిబంధనల మేరకే స్థానిక అవసరాల ఉచిత ఇసుక విధానం

**జిల్లా కలెక్టర్ డా .శ్రీధర్ చెరుకూరి**

**ఉచిత ఇసుక విధానంపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా**






**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 15 నంది పత్రిక** స్థానిక అవసరాల నిమిత్తం ఉచిత ఇసుక సరఫరా.. విధానం అమలులో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇసుక రీచుల నుండి ఇసుకను సరఫరా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా .శ్రీధర్ చెరుకూరి తెలిపారు.శు క్రవారం అమరావతి నుండి... స్థానిక అవసరాల నిమిత్తం ఉచిత ఇసుక పంపిణీ విధానంపై ..మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ డా .శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్, మైన్స్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైన్స్ %ఉ% జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా విసి ద్వారా.. స్థానిక అవసరాల కోసం వినియోగం కోసం ముందస్తు సమాచారం, ఇసుక బుకింగ్ రిజిస్ట్రేషన్లు %ఉ% పంపకాల స్థితి, మాన్యువల్ రీచ్‌ల నిర్వహణ, టెండర్ల ఖరారు %ఉ% రేటు స్థిరీకరణ, మినరల్ డీలర్స్ లైసెన్స్ (ఎండిఎల్) స్థితి, బల్క్ యూజర్ సమస్యలు, జిల్లాలో ప్రస్తుత నిర్వహణ చార్జీల ధరలు, ఇసుక సరఫరా నిర్వహణ పై అందిన ఫిర్యాదులు %ఉ% పరిష్కారాలు, ఆర్డర్ల పోస్ట్ వెరిఫికేషన్.. తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. గ్రామాల్లో స్థానిక అవసరాల కోసం స్థానిక ప్రాంతాల్లో లభ్యమయ్యే ఇసుకను ఎడ్లబండ్లతో పాటు, ట్రాక్టర్లలో ఉచితంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని.., వాణిజ్యపరంగా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. టెండర్ల ప్రక్రియను వారం రోజుల్లోగా అన్ని జిల్లాల్లో పూర్తి చేయాలన్నారు.

సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. మైన్స్%ఉ% జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా సూచలన మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్థానిక అవసరాల ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రాంతాల్లో లభ్యమయ్యే ఇసుకను స్థానిక అవసరాల కోసం ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలలో ఉచితంగా రవాణా చేసుకొని వినియోగించుకోవచ్చునని, ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వాణిజ్యపరంగా వినియోగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ప్రజలకు పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో స్థానిక అవసరాల కోసం ఇసుక సరఫరా, సాధారణ అవసరాల కోసం.. ఇసుకను బుక్ చేసుకునే విధానాన్ని పరిశీలించారుఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు, గ్రౌండ్ వాటర్ అధికారులు, ఇరిగేషన్, పోలీసు, అనుబంధ శాఖల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కల్పించండి.

**-ప్రతి బిఎల్వో పడక్బందీగా స్పెషల్ క్యాంపెన్ డేలో పాల్గొనండి**



**కొత్తపల్లి: నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్.** ఓటువిలువను గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, ఈ నెలలో జరిగే స్పెషల్క్యాంపెన్డేలో ప్రతి బీఎల్వో పకడ్భందిగా పాల్గొని అర్జిదారుల వివరాలు తీసుకోవాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఈనెల 23,24 తేదిలలో మండలంలో నిర్వహించే ఓటర్ల స్పెషల్ క్యాంపెన్డేకు అందరూ సన్నద్ధమై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జిదారుల నుంచి పూర్తి వివరాలు, తప్పులు లేకుండా చూసేందుకు, ధరఖాస్తు ఫారాలను సేకరించే విధానాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఓటు హక్కు పొందే వయస్సు కలిగి ఉండి ఓటుహక్కులేని వారిని గుర్తించి ధరఖాస్తు చేసుకొనేలా చూడాలన్నారు. అదేవిధంగా ఓటరుకార్డులో తప్పులు, ఓప్పులు, చేర్పులు, మార్పులు ఉంటే సరిచేసుకొనేవారిని కూడా గుర్తించి వారి నుంచి ధరఖాస్తులు పొందాలని సూచిచారు. ప్రతి బీఎల్లో సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఆపరేటర్ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



**కొత్తపల్లి: నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు అవ్వాలని ఎంపీడీఓ మేరి, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై ఒక్కరోజు శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామాలలో మౌళిక వసతులైన త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పరిశుధ్యం, హర్టికల్చర్, గృహనిర్మాణాలు, రైతులకు కావాల్సిన అవసరతలు వంటివాటినిని ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరం గ్రామాల అభివృద్ధికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంతకు ముందుగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## బేతంచెర్ల పట్టణ, గ్రామాలకు శనివారం విధ్యుత్ సప్లై లో అంతరాయం.



**బేతంచెర్ల నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణ, గ్రామాలలో శనివారం ఉదయం 9 గంటలనుండిమధ్యాహ్నం 2 గంటలవరకు విధ్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బేతంచెర్ల పట్టణ, రూరల్ విద్యుత్ ఏఈలు శ్రీనివాసులు, పుల్లయ్యలు తెలియజేశారు.మండలం,ఆర్ఎస్. రంగాపురం విధ్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు మినహా విధ్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు.కనుక రైతులు, పరిశ్రమల యజమానులు,విధ్యుత్ వినియోగదారులు ఈ విషయం ను గమనించాలని విధ్యుత్ అధికారులు తెలిపారు

## ఇంటింటి క్యాన్సర్ సర్వే నిర్వహించి న వైద్య సిబ్బంది



**పాములపాడు నవంబర్-15 పల్లె వెలుగు న్యూస్** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలోఎన్ సి డి- 3.0 లో భాగంగా ఈరోజు ఎమ్ ఎల్ హెచ్పి మమత, ఏఎన్ఎం దొరకమ్మ, ఆశ వర్కర్లు-ముద్రగడ.లక్ష్మీదేవి, సుధారాణి లు కలిసి క్యాన్సర్ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రుద్రవరం ఎంఎల్ హెచ్ పి మమత మాట్లాడుతూ18 సంవత్సరాలనుండి మహిళలకు, పురుషులకు తప్పనిసరిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. వ్యాధిని ముందుగా కనుకుంటే నివారణకు సులభంగా ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలకు పైబడిన, వారు క్యాన్సర్ పరీక్షలు, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్, రక్త పరీక్షలు, ఇతర అన్ని క్యాన్సర్ లకు బిపి.పరీక్షలు ఇంటింటి కి వెళ్లి చేస్తారని, అందరూ తప్పకుండా ఈ సర్వే లో నమోదు చేపించుకోవాలన్నారు. అందరూ ఈ టెస్ట్ ల ద్వారా వ్యాధిని ముందుగా పసిగట్టవచ్చును కాబట్టి ప్రజలంతా మా సహకరించాలి. క్యాన్సర్ పై అవగాహన, సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రవరం ఎమ్మెల్ హెచ్పి మమత,ఏఎన్ఎం దొరకమ్మ,ఆశా కార్యకర్తలు ముద్రగడ.లక్ష్మీదేవి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 15పల్లె వెలుగు న్యూస్** తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతుతున్న అభివృద్ధి పనులను స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్, ఇండోర్ స్టేడియం, మల్టీలెవల్ కార్ పార్కింగ్ పనులను శుక్రవారం ఇంజినీరింగ్ , స్మార్ట్ సిటీ అధికారులతో కలసి పరిశీలించారు. మూడు ప్రాజెక్టుల పనుల పురోగతిపై అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇచ్చిన గడువు లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలని అన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ పనుల్లో నాణ్యతను, నిర్మాణ పనుల ప్లాన్ ను పరిశీలించారు. ప్లాన్ ప్రకారం త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఇండోర్ స్టేడియం ను పరిశీలించారు. షటిల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, జిమ్ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టులను పరిశీలించారు. ప్రేక్షకులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన సీటింగ్ జోన్ ను పరిశీలించి, పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏడు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ మల్టి లెవల్ కార్ పార్కింగ్ భవనం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, మధుబాబు, ఏ ఈ కాం ప్రతినిధి బాలాజి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.



## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15.పల్లె వెలుగు న్యూస్** నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల(అటానమస్), భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి ఉత్సవములు ఏఐసిటీఈ వారి ఆదేశానుసారం జన జాతీయ గౌరవ్ దివస్ ను ఘనముగా నిర్వహించడం జరిగినది అని కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బిర్సా ముండా ముండా జాతికి చెందినవాడు అని 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝూర?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు అని 22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు అని తద్వారా భారత స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు అని ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటు లోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది అని ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా అని తెలియ చేసారు. బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుం డానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనది అని కావున ప్రతి ఒక్కరుకూడా ఇటువంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని జీవితములో ఎన్నో సాధించాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసారు. కళాశాల ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారం జన జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఈనెల 15 వ తారిఖు నుంచి 26 వ తారిఖు వరకు కళాశాల లో నిర్వహించడం జరుగునని ఈ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించడం జరుగునని అదేవిధముగా క్విజ్ పోటీలు ట్రైబల్ ఫ్రీడం ఫైటర్స్ గురించి అదేవిధముగా వారి సంస్కృతీ సంప్రదాయాల గురించి విద్యార్థులలో అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తూ ఉన్నామని తెలియచేసారు. ఈ కార్యక్రములో కళాశాల అధ్యా పకులు మరియు విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొన్నారు. చివరగా జాతీయగీతా లాపనతో సమావేశం ముగించడం జరిగింది.

## జిఎం ఫర్నిచర్స్ షాపును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్ , తులసి రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రూట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎం ఫర్నిచర్స్ షాపును టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ , మార్కెట్ డైరెక్టర్ తులసిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతం వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధి చెందుతున్న వ్యాపారంగంలో గౌస్ నూతనంగా ఫర్నిచర్ షాప్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు అభివృద్ధి చెంది ఇలాంటి షాపులు మరిన్ని ఓపెన్ చేసి నంద్యాల ప్రజలకు నాణ్యతతో కూడిన ఫర్నిచర్ ను అందించాలని తెలియజేశారు.

## కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**-శ్రీశైలంలో జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**-జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. పల్లె వెలుగు న్యూస్**):నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ శివాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముక్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది.భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ప్రదేశాలు,పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను పైన తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి అక్కడ తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పుణ్య స్నానాలను ఆచరించడానికి విచ్చేసే భక్తులు, యువకులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలీసులు సూచించే



సూచనలు, హెచ్చరికలు ప్రజల రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ, ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

## సచివాలయాల దగ్గర జరిగే వ్యక్తిగత అర్జీల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15పల్లె వెలుగు న్యూస్** సిపిఐ రాష్ట్ర సమితి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి. పిలుపు మేరకు ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని సిపిఐ శాఖ కార్యదర్శులకు అర్జీలను ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.అనంతరం మాట్లాడుతూ నంద్యాలలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారు కూలి నాలి చేసుకుంటూ అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఒకవైపు నిత్యవసరకులు విపరీతంగా పెరగడం డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరల తో ఇబ్బంది పడడం జరుగుతుంది ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలలో నివాసాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఇచ్చి పక్కా ఇళ్లకు ఐదు లక్షల వరకు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని అన్నారు ఎందుకంటే బిల్డింగ్ కు సంబంధించిన ముడి సరుకులు అన్నీ కూడా పెరగడం జరిగింది.పేదలకు ఇంటి స్థలాలు పోరాడి ఇప్పించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందుంటుందని అన్నారు.సోమవారం 18 వ తారీకు తమ తమ వార్డులలో ఉన్న సచివాలయాల దగ్గరకు వ్యక్తిగత అర్జీలు తీసుకొని అందరూ రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు భూమని శ్రీనివాసులు .దప్పు ఖలీల్. కరిముల్లా. సాల మద్దిలేటి. మద్దయ్య. నాగరాజు. మా భాష. ఇస్మాయిల్. నాయక్. చాంద్బాషా. వెంకటమ్మ. తదితరులు పాల్గొన్నారు.



## నవ నందుల ప్రధక్షిణ పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆశీస్సులతో పుణ్య శ్రీ రాధా మనోహర దాస్ స్వామీజీ , శ్రీ కమలానంద భారతి స్వామీజీ గార్ల ఆధ్వర్యంలో నవనందుల ప్రదక్షిణ పాదయాత్ర నంద్యాల పట్టణంలోని ప్రథమ నంధీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నవనందుల ప్రదక్షిణకు పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తాదులు నంద్యాల చుట్టుపక్కల ఉన్న నవనందులను కాలినడకతో దర్శించుకోవడం చాలా శుభ పరిణామం అని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆ కుటుంబాలపై ఉండాలని



ప్రార్థిస్తున్నాను అన్నారు . అనంతరం ప్రథమనంది దేవస్థానం నుండి నవనందుల ప్రదక్షిణకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు, భక్తులు, హిందూ సంస్థల ప్రతినిధులు తదితరులు.

## వివోఏ లపై రాజకీయ నాయకులు అధికారుల వేధింపులు ఆపాలి.

**బేతంచెర్ల నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో వెలుగు యానిమేటర్స్ సమావేశం వివోఏల మండల కార్యదర్శి ఎన్. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వివోఏలసంఘం జిల్లా అధ్యక్షులు సోమన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు విఓఏల సమస్యలపై సోమన్న మాట్లాడుతూ రాజకీయ కక్షలతో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, వెలుగు అధికారులు కుమ్మక్కై, నిబంధనలకు విరుద్ధంగా యానిమేటర్లను( విఓఎ) తీసివేస్తాము, మీరు కోర్టుకు పోయిననూ మిమ్మల్ని తొలగించిదే అని అధికారులు అనడం, రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడమే అని అన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిరు ఉద్యోగుల పట్ల శాపంగా మారిందన్నారు. చిన్న చిన్న ఉద్యోగులను, ఉన్న ఫలంగా తొలగించడం సమంజసం కాదన్నారు. వివోఏ



(బుక్ కిపర్స్) లను తొలగించాలంటే గ్రామసభలు పెట్టి తీర్మానం చేయాలి.కానీ బలవంతంగా మహిళా పొదుపు గ్రూపుల సభ్యులతో, ఖాళీ తెల్ల పేపర్లపై సంతకాలు చేయించి తీసుకొని వస్తే, దానిని అంగీకరించడం ఏపీఎం రాజకీయ నాయకులకు తొత్తుగా వ్యవహరించడమే అని అన్నారు.కనుక వెంటనే అధికారులు, రాజకీయ నాయకులు, వివోఏలపై వేధింపులు ఆపకపోతే, పోరాటలతో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బేతంచెర్ల మండల గ్రామాల నుండి అధిక వివోఏలు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అధికారి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రెడ్ క్రాస్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. (నంది పత్రిక** ):నంద్యాల జిల్లాకు బదిలీపై నూతనంగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి డి రాము నాయక్ ని రెడ్ క్రాస్ బృందం కలిసి దుశలువ పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.నంద్యాల జిల్లాలో భవిష్యత్తులో రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టబోయే కార్యక్రమాలకు డిఆర్ఓ గారిని సహకారం అందజేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు.డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ పటిష్టత కోసం సహకరిస్తానని అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని తెలియజేశారు.




## జ్వాలాతోరణానికి నూలు ఒత్తుల సమర్పణ

**శ్రీశైలం నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని (15.11.2024) సాయంకాలం గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణోత్సవం నిర్వహించబడుతుంది.

కాగా జ్వాలాతోరణోత్సవానికి వినియోగించే ఈ నూలుఒత్తులను బాపట్ల జిల్లా వేటపాలెం మండలం, ఆమోదగిరిపట్నానికి చెందిన వసుంధరరావు, చింతా రామకృష్ణారావులు ఈ ఉదయం సమర్పించారు.

సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి ప్రదక్షిణపూర్వకంగా వీరు ఈ నూలు ఒత్తులను సమర్పించడం జరిగింది.ఈ సమర్పణ కార్యక్రమంలో దేవదాయశాఖ జాయింట్ కమీషనర్ మరియు కార్తీక మాసోత్సవాల ప్రత్యేక అధికారి శ్రీ ఎస్. ఎస్. చంద్రశేఖర ఆజాద్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలి



**కొత్తపల్లి: నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు చిన్నస్వామి పార్థసారథి చాందిని తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న ఎంపీడీవో మేరీ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ బాధ్యతలు లేకుండా పంచాయతీ పరిధిలో పనులు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సచివాలయ బాధ్యతలు పంచాయతీ పరిపాలన బాధ్యతలు అన్ని రకాల బాధ్యతలు చూడడం వల్ల పని భారం పెరిగి ఒత్తిళ్లకు లోనవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అనేక రకాల సర్వేలు ఉండడంవల్ల ఆ సర్వేలు చేయడంతో, సచివాలయ సిబ్బందితో చేయించడం పని భారం పెరిగిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు మాపై దయవుంచి పంచాయతీ పరిధిలో ఉన్న పనులు మాకు అప్పజెప్పాలన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది అలసత్వం వహించిన పంచాయతీ కార్యదర్శులను బాధ్యులు చేయకుండా చూడాలన్నారు. సచివాలయ బాధ్యతలనుంచి పూర్తిస్థాయిలో మినహాయింపు చేసి పంచాయతీ కార్యదర్శి గా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతమ్మ అజ్మతున్నిసా నాగ రాజు ఉన్నారు.

## తెలుగుదేశం సభ్యత్వ నమోదు

**వెలుగోడు నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పిలుపుతో శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు పార్టీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి గారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు వెలుగోడు పట్టణం 104 వ బూత్ నందు బూత్ ఇంచార్జ్, ఐటీడీపీ జనరల్ సెక్రటరీ షేక్ హుస్సేన్ సాహెబ్ నిర్వహించడం జరిగింది...



# శ్రీ మద్దిలేటీ స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవవేడుకలు - పల్లకి సేవ.



**బేతంచెర్ల నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్**

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో కొలువైవున్న లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి శనివారం కార్తీక దీపోత్సవ కార్యక్రమం ను ఉప కమిషనర్ %ఔ% ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక బృందం పూజా కార్యక్రమాలతో, శ్రీ స్వామి వారిని పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సిబ్బంది తోపాటు అధిక సంఖ్యలో



భక్తులుపాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన సంగమేశ్వరం

## -కృష్ణానదిలో పుణ్యస్నానాలతో భక్తుల రద్దీ



**కొత్తపల్లి: నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** కార్తీకమాసంలో భాగంగా శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా భక్తులతో

సప్తనది సంగమేశ్వరం కిక్కిరిసి పోయింది. పుణ్యస్నానాలతో కృష్ణానదీలో భక్తుల రద్దీ ఎక్కువైంది.సూర్యోదయం నుంచి సూర్యాస్థమయం వరకు కృష్ణానదిలో పుణ్యస్నానాలు, నదిలో అరటి దొన్నెలతో దీపములు వదులుట, ఉమామహేశ్వరాలయం ప్రాంగణంలో వొత్తులు వెలిగించి బ్రహ్మసూత్ర శ్రీ సంగమేశ్వర స్వామికి అభిషేకములు చేసుకొన్నారు. పౌర్ణమ సందర్భంగా శ్రీ లలితా దేవికి, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు, విశేష పూజలు జరిగాయి. వందల సంఖ్యలో అనేక మంది భక్తులతో సంగమేశ్వరంలో కార్తీకమాసం శోభాయామానంగా జరిగింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ కేశవ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



# మహానంది పుణ్యక్షేత్రంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేక పూజలు



**మహానంది నవంబర్ 15పల్లె వెలుగు న్యూస్** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ ఈవో ఎన్.చంద్రశేఖర్ రెడ్డి,దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వాదం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన




**పల్లె వెలుగు న్యూస్ : నవంబర్15** రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ మండలం కొత్తబురుజు గ్రామంలో అధికారుల వేధింపుల వలన గుండెపోటుతో మరణించిన బుక్ కీపర్ వెంకటరామిరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బుగ్గన మాట్లాడుతూ మరణించిన వ్యక్తి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వెంకటరామిరెడ్డి మరణానికి కారణమైన అధికారులను ఎవర్నీ ఆరు నూరైనా నూరు ఆరైన వదలిపెట్టము,అతని కుటుంబానికి అవసరమైతే సప్త సముద్రానైన దాటిగానీ న్యాయం చేకూరుస్తామని మంత్రి బుగ్గన హామీ ఇచ్చారు.



# కార్తిక శోభను సంతరించుకున్న ఆలయాలు,

## భక్తులతో కిక్కరేసిన ఆలయాలు,

## కార్తీకదీపం వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు,





**ఆత్మకూరునవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** కార్తీక మాసం ప్రారంభం కావడంతో పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కార్తిక శోభను సంతరించుకున్నాయి, కార్తిక దీపాల కాంతిలో ఆలయాలు విరాజిల్లుతున్నాయి, కార్తీక మాసం ప్రారంభం నుంచి ఆలయాల్లో మహిళలు అధిక సంఖ్యలో చేరుకొని కార్తిక దీపాలు వెలిగిస్తూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు, శుక్రవారం కార్తిక పౌర్ణమి కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకొని కార్తీక పూజలు నిర్వహిస్తున్నారు, కార్తీకదీపం వెలిగిస్తూ ప్రత్యేక పూజలు చేశారు, పౌర్ణమి నాడు ఆలయాలకు చేరుకొని కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ప్రత్యేక ఫలితం ఉంటుందని భావించిన భక్తులకు అధికంగా ఆలయాలకు చేరుకున్నారు, దీంతో పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామంలోని ఆలయాలు కిక్కరించిపోయాయి, అలాగే మండల పరిధిలోని సప్త నదుల సంగమేశ్వరం, రుద్ర కోటేశ్వర క్షేత్రంలో, కొలను భారతి క్షేత్రం, గుమ్మితం, క్షేత్రాలకు తెల్లవారుజాము నుంచి స్థానికులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే భక్తులు ఉసిరిక చెట్టు కింద కు చేరుకొని పూజలు నిర్వహించికార్తికవనభోజనాలు చేశారు కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని కొలను భారతి క్షేత్రం సంగమేశ్వర క్షేత్రం రుద్ర కోటేశ్వర క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం పార్టీస్ వారు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపారు,



# వాసాపురం లో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఇరిగెల దంపతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా రుద్రవరం మండలం కొండ మాయ పల్లె వెలగల పల్లె పొలిమేరలో వెలసిన శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి మరియు మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి వార్ల సన్నిధిలో జరుగుచున్న శ్రీ లక్ష్మీ గణపతి హెూమం. రుద్ర హెూమం. మృత్యుంజయ హెూమం. నవగ్రహెూమము పూర్ణాహుతి కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన పార్టీ అధికార ప్రతినిధిఇరిగెల సూర్యనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు

# 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**మంత్రాలయం,న్యూస్ :**



మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం చెక్ పోస్టు వద్ద శుక్రవారం అక్రమంగా కర్నాటకకు తరలిస్తున్న 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎస్సై విజయ్ కుమార్ పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర, కర్నాటక సరిహద్దు లోని మాధవరం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేస్తుండగా, ఆదోని వైపు నుంచి రాయచూరు కు తరలిస్తున్న దాదాపు 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని రాయచూరు కు చెందిన వ్యక్తి సి. శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ నాయుడు, ఆర్ఐ ఆదామ్, వీఆర్వో నరసప్ప సిబ్బంది తో కలిసి పంచనామా చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# ఏపీ డీజీపీను కలిసిన.. ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావును మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆయన కుమారుడు రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమలరావుకు పుష్ప గుచ్చం అందచేశారు.ఈ సందర్భంగా మంత్రాలయం నియోజవర్గంలో ముఖ్యమైన పలు అంశాలపై డిజిపి తో ఎన్ రాఘవేంద్ర రెడ్డి గారు చర్చించారు.



# మహానంది పుణ్యక్షేత్రంలో ఏఎస్పీ యుగంధర్ బాబు

**మహానంది నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగేందర్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్షేత్రానికి వచ్చిన వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వాదం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట మహానంది ఎన్.రామ్మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# రూ.40 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు ప్రారంభం

**మంత్రాలయం,న్యూస్ :** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంజూరైన రూ. 40 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లు శుక్రవారం మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో మన మంత్రాలయం నియోజకవర్గంలోని పల్లెల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ హయంలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి లేక ఎన్నో ఇబ్బందులు పడిన ప్రజలు ఈ అభివృద్ధి పనులు చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ,ఉరుకుందు, భీమారెడ్డి,నాగరాజు,సిద్దయ్య, ఈరన్న,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పుస్తక పఠనం ద్వారా మేథోశక్తిని పెంపొందించుకోవచ్చు



**మహానంది నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** పుస్తక పఠనం ద్వారా మేథోశక్తిని పెంపొందించుకోవచ్చని తిమ్మాపురం గ్రంథాలయ శాఖ అధికారి జి.రవిరాజు పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కథల పుస్తకాలు,జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు,ప్రముఖుల జీవిత చరిత్ర సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహానందీశ్వర స్కూల్ హెచ్ఎం హరిబాబు,దూదేకుల చంద్రమౌళి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక డంప్ స్థలం పరిశీలించిన మైనింగ్ అధికారులు

**నందికొట్కూరు నవంబర్15,పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు మైనింగ్ ఏ డి సూచనల మేరకు నందికొట్కూరు లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన ఇసుక పాలసీలో భాగంగా ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులకు అందుబాటులో ఇసుక ఉండేందుకు ఇసుక డంప్ కొరకు స్థలాన్ని నంద్యాల జిల్లా ఏ జి మైనింగ్ అధికారి శ్రీనివాసులు, మైనింగ్ సర్వేయర్ భాగ్యవళ్ళిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మిడుతూరు రోడ్డులో ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న 1.05 ఎకరాల స్థలాన్ని , వే బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇసుక డంప్ కొరకు అల్వాల బాల వెంకట సురేష్ అనే వ్యక్తికి ఇసుక టెండర్ దక్కించుకున్నారు. ఆయనకు సంబంధించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ ఏ డి ఆదేశాల మేరకు మైనింగ్ అధికారులు పరిశీలించారు. వీరితో పాటు విఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఐచర్ వాహనం - బైక్ ఢీ

### వ్యక్తికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన ఎస్ ఐ తిరుపాలు






**నందికొట్కూరు నవంబర్15, పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్టుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో డాబా వద్ద ఐచర్ వాహనం బైకు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం లో ఒక వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ ఐ తిరుపాలు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్ నుండి ఆత్మకూరు వైపుకు బైకుపై సలీం అనే వ్యక్తి వెళ్తున్నారని, ఆత్మకూరు నుండి కర్నూలు వైపు వెళ్తున్న ఐచర్ వాహనం ఢీ కొనిందన్నారు. ఈ సంఘటన లో బైకుపై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తిరుపాలు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపాలు తెలిపారు.

# అందరి జీవితాలలో వెలుగులు నింపేది కార్తిక పౌర్ణమి





### -మల్లెల రాజశేఖర్ గౌడ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. పల్లె వెలుగు న్యూస్** ):అందరి జీవితాలలో వెలుగులు నింపేది కార్తిక పౌర్ణమి అని, దీపం జ్ఞానానికి సంకేతం అని, మనమందరం జ్ఞాన మార్గంలో నడవాలని, ధర్మ కర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్తీక పౌర్ణమి వేడుకలలో పాల్గొని వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శృంగేరి మఠం జ్యోతిష్య శాస్త్ర పండితులు ఫణి శశాంక శర్మ నేతృత్వంలో మాతృమూర్తులందరితో సామూహిక లక్ష్య కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.రమేశ్ , కె.చిన్నయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, డీలర్ రామిరెడ్డి, అయ్యప్ప మరియు శివ దీక్షా స్వాములు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు సేవ్ నేచర్ వ్యవస్థాపకులు అంబిలి చంద్రమౌళి భక్తులకు తులసీ మొక్కలను వితరణ చేశారు.





# 20 వ తేదీ నుండి ఇసుక నిల్వ డిపోలు ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. పల్లె వెలుగు న్యూస్** ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఇసుక సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున ఇసుక వినియోగదారుల సౌలభ్యం కోసం ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. నంద్యాల, బనగానపల్లెలో టన్ను ఇసుక 884 రూపాయలు, నందికొట్కూరులో టన్ను ఇసుక 744 రూపాయలు, ఆళ్లగడ్డలో టన్ను ఇసుక 719 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ధారించిన ధరకే వినియోగదారులకు ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదించారు. ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో కూడ ఇసుక నిల్వ డిపోల నిర్వహణకు టెండర్లు ఆహ్వానించామని ఈనెల 19 తర్వాత అర్హులైన వెండర్లను ఖరారు చేసి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు ఎన్ని, పనిచేస్తున్నవి ఎన్ని, ఇంకను ప్రారంభించాల్సినవి ఎన్ని, రీచ్లలో అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉందా, ఇసుక సరఫరా కొరకు ఏజెన్సీల ఎంపిక, ప్రస్తుత ఇసుక రేట్లు, బల్క్ రిజిస్ట్రేషన్ మరియు సరఫరా, అంతర్రాష్ట్ర చెక్పోస్టులలో నిఘా తదితర అంశాలలో జిల్లాల వారీగా మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు ఫైనలైజ్ చేయని చోట్ల వెంటనే టెండర్లను పిలిచి ఒక వారంలోగా ఏజెన్సీలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు ఇసుకను అందిస్తోంది. సరిహద్దు చెక్పోస్టులో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో భూగర్భ గనుల శాఖ ఏడి వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును జయప్రదం చేయండి.

### కె.వి.రమణ మాదిగ.

### నందికొట్కూరు మండల ఇంచార్జ్.




**నందికొట్కూర్ నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** ఈనెల 18వ తేదీన కర్నూల్ నగరంలోని పోలీస్ కాలేజ్ గ్రౌండ్ నందు నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నందికొట్కూరు మండల ఇంచార్జ్ కెవి రమణ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మకొట్కూర్ కొనేటమ్మ పల్లె, మరియు పట్టణంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కె.వి రమణ మాదిగ నందికొట్కూర్ తాలూకా కన్వీనర్ ప్రేమ రాజు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగల ఆధ్వర్యంలో ఏబీఎన్ పాలెం మరియు మారుతి నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఈనెల 18వ తారీఖున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పర్యటిస్తూ మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని కార్యక్రమ జయప్రదం పై మాదిగ పల్లెలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు ఏబీఎన్ పాలెం నాయకులు మరియు టిడిపి నాయకులు కళాకర్ , ప్రకాశం మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తుంగభద్ర నదీతీరంలో తుంగా హారతి మహోత్సవం

### తుంగా తీరంలో ఆధ్యాత్మిక శోభ

### -లక్ష దీపోత్సవాలతో కళ కళ లాడిన తుంగభద్ర నది

### -నది తీరంలో శ్రీ ప్రహ్లాద రాయలకు విశేష పూజలు

**మంత్రాలయం,న్యూస్ :** ప్రసిద్ధ ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం తుంగభద్ర నది తీరంలో ఆధ్యాత్మిక శోభ వెదజల్లింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా, శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో తుంగా హారతి మహోత్సవం వేడుకలు కమనీయంగా జరిగాయి. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను తుంగభద్ర నది వరకు పల్లకిలో ఊరేగించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదిక పై స్వామి వారిని ఆశీనులను చేసి చేసి తేరార్తి తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుంగా హారతి మహోత్సవంలో భాగంగా తుంగభద్రమ్మ కు ప్రత్యేక పూజలు చేసి తుంగా హారతి ఇచ్చారు. అనంతరం నదీ తీరంలో లక్ష దీపోత్సవాలను పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ప్రారంభించారు. తరువాత భక్తులు లక్ష దీపోత్సవాలను వెలిగించారు. కార్తీక దీపోత్సవాలతో తుంగభద్ర నది కళ కళ లాడింది.అక్కడి నుంచి శ్రీ ప్రహ్లాద రాయలను శ్రీ మఠం వరకు పల్లకిలో ఊరేగించారు.తదనంతరం శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా జ్వాలా తోరణం నిర్వహించారు. కార్యక్రమంలో మఠం అధికారులు ఏఏఓ మాధవ శెట్టి, మేనే జర్ వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, వ్యాసరాజాచార్, బిందుమాధవచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు పాల్గొన్నారు.







# కార్తీక కోటి దీపకాంతులతో వెలుగొందిన మహానంది పుణ్యక్షేత్రం

## వైభవంగా జ్వాలాతోరణం,కోటి దీపోత్సవం వేడుకలు

**మహానంది నవంబర్ 15 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రం కార్తీక కోటి దీపకాంతులతో దేదిద్యమానంగా వెలుగొండింది.కార్తీక పౌర్ణమి కృత్తికా దీపోత్సవం సందర్భంగా కోటి దీపోత్సవం,జ్వాలాతోరణ పూజలు అత్యంత వైభవంగా వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ముందుగా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం గర్భాలయంలో వెలిగే అఖండదీపము నుండి అగ్నిని స్వీకరించి, శ్రీ కామేశ్వరి మహానందీశ్వరుల ఉత్సవమూర్తులను ఆలయం ముందు భాగంలో ఆస్థానం గావించి వేలాదిమంది భక్తుల సమక్షంలో జ్వాలాతోరణం పూజలు నిర్వహించారు.ఆలయంలోని పుష్కరిణి వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి జలహారతులు సమర్పించారు.చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా కట్టుకున్నాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్.రామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.













# నేడు ఆచంటలో అఖండ జ్యోతి

## ఆచంట ఉమా రామలింగేశ్వరాలయంలో వెలిగించిన అఖండ జ్యోతి (ఫైల్) కర్పూర జ్యోతి ప్రజ్వలనకు ఏర్పాట్లు

**ఆచంట,** ప్రసిద్ధి చెందిన రామేశ్వరస్వామి ఆలయం వద్ద శు క్రవారం సాయంత్రం అఖండ జ్యోతి (కర్పూర జ్యోతి) ప్రజ్వలనకు ఆలయ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం పౌర్ణమి రోజున అఖండ జ్యోతిని వెలిగించడం ఇక్కడ ఆనవాయితీ. ముందుగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కృత్తిక నక్షత్ర హోమం, మండపారాధన, పూర్ణాహుతి మహానైవేద్యం, దూపసేవ, నిర్వహించి కర్పూర జ్యోతిని వెలిగిస్తారు.

**కర్పూర జ్యోతి విశిష్టత** రెండు కేజీల దూదితో చేసిన ఏక ఒత్తి, ఇత్తడి మండిగను గడ్డితో చుట్టి దీప స్థంభంపై ఉంచుతారు. దానిలో నెయ్యిపోసి ఒత్తిని ఉంచి జ్యోతిని వెలిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు వెలిగించిన కర్పూరజ్యోతి జనవరి వరకు నిరంత రం వెలుగుతూనే ఉంటుంది. జ్యోతిని వెలిగించే రోజున జిల్లా నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని కర్పూర జ్యోతికి ఆవు నెయ్యి సమర్పిస్తారు. మొదటి రోజునే భక్తులు సమర్పించిన ఆవు నెయ్యి సుమారు 50 కేజీల పైగా ఉంటుంది. ఎప్పటికప్పుడు నెయ్యిని భారీ పాత్రలోకి సేకరిస్తారు.



సేకరించని నెయ్యి నిల్వ ముగిసే వరకు జ్యోతి ప్రజ్వరిల్లుతునే ఉంటుంది. ఆచంట గంధర్వ మహల్‌కు చెందిన గొడవర్తి కుటుంబీకులు కర్పూర జ్యోతిని వెలిగించడం ఆనవాయితీ. సుమారు 150 సంవత్సరాల నుంచి గొడవర్తి కుటుంబీకులు కర్పూర జ్యోతిని వెలిగిస్తున్నారు. మహత్తర అఖండ జ్యోతి అరుణాచలం, కాశీ తర్వాత ఆచంటలో మాత్ర మే పౌర్ణమి రోజున వెలిగిస్తారు. కర్పూర జ్యోతి ప్రజ్వలనకు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో ఆదిమూలం వెంకట సత్యనారాయణ తెలిపారు. సుమారు 20 వేల మందికిపైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, తగిన ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

# ఉద్యోగులకు భద్రత కల్పించాలి



## ఆందోళన చేస్తున్న108 ఉద్యోగులు

**పాలకొండ,** తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని 104 ఉద్యోగులు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తమను వైద్య ఆరోగ్యశాఖ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఈ సర్వీస్ ప్రొవైడర్లు మారినప్పుడల్లా తాము ఆర్థికంగా చితికి పోయామన్నారు. ఈ నెల 108 సర్వీసులను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీ నుంచి తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళతామని తెలిపారు.

**సీతంపేట** ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 108 సిబ్బంది ఈనెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు జి.అప్పలనాయుడు తెలిపారు. గురువారం ఓ ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం 108 ఉద్యోగులను వైద్య ఆరోగ్యశాఖ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఈ సర్వీస్ ప్రొవైడర్‌లు మారినప్పు డు తాము ఆర్థికంగా చితికిపో తున్నామని అన్నారు. 108 సర్వీసులను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**బలిజిపేట,** తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని 108 ఉద్యోగులు రెడ్డి ధనుంజయనాయుడు, సత్యనారాయణ, శంకరరావు, నాగరాజు తదితరులు కోరారు. వారు గురువారం మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళతామని తెలిపారు.



CINEMA PRODUCTION



# భైరవం హీరోయిన్స్ లుక్స్ ఇవే..





బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పత్రాలు పోషిస్తున్న చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. ఇందులో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. రీసెంట్ గా వెన్నెల పాత్రలో అదితి శంకర్ ని (%ూాంట్ప్రఱ ంష్ట్రుఅఝతీ%) పరిచయం చేసిన ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. శుక్రవారం మరో ఇద్దరు హీరోయిన్లను పరిచయం చేశారు. దివ్యా పిళ్లై ని బంగారు బొమ్మ "పూర్ణిమ"గా, మరో హీరోయిన్ ఆనందిని తెలుగింటి అందం నీలిమగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ లో దివ్యా పిళ్లై ట్రెడిషనల్ శారీలో బ్యూటీఫుల్ గా కనిపించారు. తులసి కోట దగ్గర పూజ చేస్తున్న ఆనంది తెలుగింటి అందంగా మైమరపించారు. ఈ రెండు పోస్టర్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కదలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

# పుష్ప-2 గురించి అదిరే అప్‌డేట్ ఇచ్చిన రష్మిక..





# పవన్ వచ్చే అవకాశం లేదు..



రానా దగ్గుబాటి హోస్ట్‌గా 'ది రానా దగ్గుబాటి షో' చేస్తున్న సంగతి తెలిసిందే. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ నెల 23 నుంచి ఈ షో ప్రసారం కానుంది. దీని ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ వేడుకలో ఆయన ఆసక్తికర విషయాలు చెప్పారు. ఉత్తరాది ప్రేక్షకులెవరికీ తాను, ప్రభాస్ తెలియదని, బాహుబలి సినిమా ప్రచారానికి ముంబయి వెళ్లినప్పుడు తమని తాము పరిచయం చేసుకున్నామని అన్నారు. 'మీ షోని పాన్ ఇండియా స్టార్లతో కాకుండా టైర్ 2 హీరోలతో ప్రారంబించినట్టున్నారు ఎందుకు?' అని అడగ్గా.. "అవేమైనా ట్రైన్ బెర్తులా..?" అని నవ్వుతూ ప్రశ్నించారు. "సినిమాలు తీసే వారికి లెక్కలు ఉండొచ్చుగానీ ప్రేక్షకుడికి ఉండవు. కంటెంట్ నచ్చితే చూస్తాడంతే. ప్రాంతీయ సినిమాగా రూపొందిన 'హనుమాన్'ను ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులు చూశారు. 'బాహుబలి'కి (%దీుష్ట్రబఝశ్రీఱ%) ముందు మేం కూడా బాలీవుడ్ ఆడియన్స్‌కు పెద్దగా తెలియదు. సినిమానే నటులను స్టార్‌లను చేస్తుంది. టైర్ 1, టైర్ 2 అనేది చెప్పుకోవడానికి బాగుంటుందేమోగానీ నేను దాన్ని నమ్మను" అని అన్నారు.

"ఇంతకుముందు నేనే చేసిన షోకు, ఈ కొత్త ప్రోగ్రామ్‌కు సంబంధం ఉండదు. సోషల్ మీడియాలో జరిగిన చర్చలు, వార్తలు గురించి ఈ షోలో ఉండవు. ఒక్కో ఎపిసోడ్‌ను 4 గంటలపాటు చిత్రీకరించాం. దాదాపు 40 నిమిషాల నిడివితో స్ట్రీమింగ్ అవుతుంది. ఇందులో రిషబ్‌శెట్టి ఎపిసోడ్ చాలా స్పెషల్. నాకు కన్నడ రాదు. ఆయనకు తెలుగు రాదు. హిందీలో బాగా మాట్లాడతారు. కానీ, నాకు హిందీలో ప్రశ్నలు వేయడం రాదు. ఇద్దరికీ తమిళ్ కొంత మేర తెలుసు. దాంతోనే మేనేజ్ చేశా. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉన్నారు కాబట్టి మా షోకు వచ్చే అవకాశం లేదు" అని తెలిపారు.

"ఈ షో చాలా డిఫరెంట్. అందుకే దీనికి 'రానా దగ్గుబాటి షో' అని పేరుపెట్టాం. ఇది ఆర్డినరీ టాక్ షో కాదు! వెరీ ఆథెంటిక్, అన్ ఫిల్టర్డ్, అన్‌స్క్రిప్టెడ్ షో. షోలో కనిపించే సెలబ్రిటీల రియల్, ఫిల్టర్ చేయని జీవితాల్లోకి హైలీ ఎంటర్‌టైనింగ్, ఇంటరాక్టివ్ విండో. వారితో, ఇండస్ట్రీతో నా కనెక్షన్ ఫ్యామిలీ లాంటిది. మా మాటలు, మేము పంచుకునే సమయాన్ని మరింత సరదాగా సహజంగా ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీలు ఇంట్లో ఉన్నట్టుగానే హానెస్ట్ గా, నేచరల్ గా ఉండేలా చేసే ఒక రకమైన హ్యాంగ్ అవుట్ స్పాట్. సెలబ్రిటీల రియల్, యూనిక్ పర్సనాలిటీని ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీల గురించి చాలా కొత్త విషయాలని డిస్కవరీ చేసే షో ఇది. 240 దేశాలలో ఈ షో ప్రసారం కావడం హ్యాపీగా వుంది. ఈ షో ఆడియన్స్ కి డిఫరెంట్ అండ్ హైలీ ఎంటర్‌టైనింగ్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. అందరూ ఎంజాయ్ చేసేలా వుంటుంది" అన్నారు.

## నటి కస్తూరికి షాకిచ్చిన మద్రాస్ హైకోర్టు

రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి తమిళనాడు వచ్చిన వారే తెలుగువారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సినీనటి కస్తూరి పట్ల మద్రాస్ హైకోర్టు (%ఖీఝంతీఝం ఎఱస్త్రష్ట జశీబతీ%) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష ప్రేరేపితమేనని తేల్చిచెప్పింది. ఇటీవల చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కస్తూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీనిపై తమిళనాడులో పలు చోట్ల కేసులు నమోదవ్వగా, ముందస్తు బెయిల్ కోసం కస్తూరి మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

ఆమె పిటిషన్‌పై గురువారం న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేష్ నేతృత్వంలోని మదురై ధర్మాసనం విచారణ జరిపింది. ఇప్పటికే కస్తూరి క్షమాపణ చెప్పినందున కేసుల్ని కొట్టివేయాలని ఆమె తరఫు న్యాయవాది అభ్యర్థించగా, జాతివిద్వేష వ్యాఖ్యలు చేసిన కస్తూరికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.



## రానా దగ్గుబాటి కొత్త షో.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే

రానా దగ్గుబాటి హోస్ట్‌గా 'ది రానా దగ్గుబాటి షో' (%ు్ప్రవ ॼఝఱఝ ఖుస్త్రస్త్రబఎ్ఱ ూష్ట్రశీష%) సెలబ్రిటీ టాక్ షో సిద్ధమవుతోంది. తాజాగా ఈ షో ట్రైలర్ విడుదలైంది. రాజమౌళి, నాని, ప్రియాంక మోహన్, నాగచైతన్య, దుల్కర్ సల్మాన్, రిషభ్ శెట్టి, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీలతోపాటు రానా సతీమణి మిహికా బజాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానాతో ఎన్నో విషయాలు షేర్ చేసుకున్నారు. ఇందులో భాగంగా.. "నీ కుటుంబం ఎలా ఉండాలని అనుకుంటున్నావు?" అని రానా ప్రశ్నించగా.. "సంతోషంగా పెళ్లి చేసుకుని.. కొంతమంది పిల్లలు" అని బదులిచ్చారు నాగ చైతన్య. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. నవంబర్ 23 నుంచి ఈ షో అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుంది.




# బాలయ్యకి పద్మ భూషణ్..

నందమూరి నటసింహం బాలకృష్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలోని మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ భూషణ్' (%ూఝంఎఝ దీష్ట్రబంష్ఘుఅ%)కు నామినేట్ అయ్యారు. సినిమా పరిశ్రమకు అలాగే ఆయన చేస్తున్న రాజకీయ, సామాజిక సేవను దృష్టిలో పెట్టుకుని ఏపీ ప్రభుత్వం ఆయనని 'పద్మ భూషణ్' అవార్డుకు నామినేట్ చేసింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డ్స్ 2025 నామినేషన్స్ నిమిత్తం సెప్టెంబర్ 15 వరకు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో నామినేట్ అయిన వారి నుండి విజేతలను జనవరి 26 రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని ప్రకటిస్తారు.



బాలయ్య విషయానికి వస్తే.. లెజెండ్ నందమూరి తారక రామారావు (%చీ ॼఝఝతీఝశీ%) నట వారసుడిగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన నందమూరి బాలకృష్ణ.. తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన నట వారసుడిగా జానపద, సాంఘిక, పౌరాణిక, చారిత్రక, సైన్స్ ఫిక్షన్, సోషియో ఫాంటసీ వంటి చిత్రాలలో నటించి టాలీవుడ్ చిత్ర సీమలో 50 ఏళ్ల నట ప్రస్థానం పూర్తి చేసుకున్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం అందుకుని తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బసవ తారకం ఇండో అమెరికన్ హాస్పటల్ చైర్మన్‌గా బాలయ్య సేవలు నిత్యం కొనియాడబడుతుంటాయి. అతి తక్కువ ధరకే క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందిస్తూ ఓ హీరోగా, ప్రజా ప్రతినిధిగా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారు బాలయ్య.

ఈ నేపథ్యంలో బాలయ్య సినీ, రాజకీయ, సేవా రంగాల్లో చేస్తోన్న సేవలను గుర్తిస్తూ 2025 సంవత్సరానికిగానూ బాలయ్యను ఏపీ ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారానికి నామినేట్ చేసింది. వాస్తవానికి ఆయనకి ఈ అవార్డు ఎప్పుడో రావాల్సి ఉండగా.. చాలా ఆలస్యమైందని నందమూరి అభిమానులు భావిస్తున్నారు.

ఈసారి రిపబ్లిక్ డేని పురస్కరించుకుని ప్రకటించే పద్మ అవార్డులలో బాలయ్య పేరు ఖచ్చితంగా ఉంటుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్యతో పాటు ఏపీ నుంచి పలువురి పేర్లను ఏపీ ప్రభుత్వం నామినేట్ చేసినట్లుగా తెలుస్తోంది.

